మోదీ- జగన్ కార్మిక ద్రోహులు

అకాల వర్షంతో రైతులు దిగాలు

విశాలాంధ్ర - చాగల్లు : గత వారం రోజులుగా దోబూచులాడుతున్న వర్షం ఆడపా దడపా పడుతూ రైతులను ఉరుకులు, పరుగులు పెట్టిస్తోంది. దాళ్వా వరి కోతలు ప్రారంభమై మాసూళ్లు చేసు కుంటున్న సమయంలో శనివారం మధ్యాహ్నం చాగల్లు మండలంలో ఈదురు గాలులతో కురిసిన వర్షంతో రైతులు కుదేలయ్యారు. మండలంలో ఇప్పటికే దాళ్వా వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో రైతులు చేతికి వచ్చిన ధాన్యాన్ని ఒబ్బిడి చేసుకుంటున్నారు. ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయి..

తాళ్లపూడిలో ఈదురు గాలులు

విశాలాంధ్ర - తాళ్లపూడి : తాళ్ళపూడి మండలం లోని పెద్దేవం గ్రామంలో వీచిన ఈదురు గాలులకు ఆర్ అండ్ బి రోడ్ ప్రక్క న గల పెద్దచెట్టు విరిగి రోడ్డుకడ్డంగా పడి పోయింది. ఈ సంఘటనలో భారీ ప్రమాదం తృటిలో తప్పింది. అదే సమయంలో అటుగా వెళ్తున్న ఆటో పై చెట్టు పడింది. అదృష్ట వశాత్తు ఎవరికి ఎటు వంటి ప్రమాదం జరగలేదు. ఈ గాలికి కొన్ని చోట్ల వరిచేలు నేల కొరిగాయి.

స్వచ్ఛంద సంస్థకు విరాళం

విశాలాంధ్ర - గోపాలపురం : మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ కు మాజీ జెడ్పిటిసి ఉండవల్లి సుభాష్ చంద్రబోస్ 35 వేల రూపాయలు విరాళంగా సంస్థ మండల చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబుకు అంద జేశారు. ఆపదలో ఉన్న వారికి అన్నార్తులకు, పేద కుటుంబాలకు పలు రకాలు సేవలు అందిస్తున్న మానవతా స్వచ్ఛంద సంస్థను ప్రోత్సహించేందుకు తన వంతు సహకారం అందిస్తున్నానన్నారు. ఈ విరాళం మొబైల్ వాటర్ ట్యాంక్ నిమిత్తం ఉపయోగించడానికి అందజేశారు. గోపాలపురం మానవతా చైర్మన్ రాంబాబు, మరికొందరు జొన్నలగడ్డ రాంబాబు, గెడా జోగేంద్ర ప్రసాద్, ఉండవల్లి రామకృష్ణ, కాకర్ల శ్రీరామ్, ఉండవల్లి గాంధీ, ముళ్ళపూడి జై రామ్ లు ఒక్కొక్కరు 5000 చొప్పున ట్యాంకు నిర్మాణానికి విరాళాలు అందజేశారు.

అన్నదేవరపేటలో గడప గడపకు

విశాలాంధ్ర - తాళ్లపూడి :రాష్ట్ర హెూం శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత కొవ్వూరు నియోజక వర్గం లో చేపట్టిన గడప గడపకు మనప్రభుత్వం 101 రోజు తాళ్ళపూడి మండలం అన్నదేవరపేట 2 సచివాలయ పరిధి లో చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన మంత్రి వనిత కు జెడ్పి వైస్ చైర్మన్ పోసిన శ్రీ లేఖ, వైకాపా నాయకులు కృష్ణ దేవరాయలు తదితరులు ఘనం గా స్వాగతం తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కుల, మత, వర్గ, పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రతి లబ్ధిదారునికి వారి ఇంటికే సంక్షేమం అందజేస్తున్నామని డాక్టర్ తానేటి వనిత తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల వద్దకు వెళ్ళినప్పుడు విన్న సమస్యలకు పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించా లని సచివాలయ సిబ్బంది, అన్ని శాఖల అధికారులను హెూంమంత్రి తానేటి వనిత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చేతులు కలపండి...ప్రాణాలను కాపాడండి

విశాలాంధ్ర-కాకినాడ : హెల్త్ అవేర్ అసోసియేషన్, సరోవర్ పోర్టికో సంయుక్త ఆధ్వర్యంలో మెయిన్ రోడ్ సరోవర్ పోర్టికో హెూటల్ సిబ్బందికి సిపిఆర్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఖిల భారత సిపిఆర్ చైర్మన్ డా.ఎస్ చక్రరావు, గౌరవ అతిథిగా తెలుగుదేశం రాష్ట్ర ఆరోగ్యవిభాగ కార్యనిర్వాహక కార్యదర్శి, హెల్త్ అవేర్ అధ్యక్షులు అలై డా. చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ చక్రరావు హెూటల్ సిబ్బందికి గుండె వ్యాధుల పట్ల అవగాహన కల్పించి గుండెపోటు వస్తే వెంటనేచేయాల్సిన సిపిఆర్ ను గూర్చి ప్రాక్టికల్ గా శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ చప్పిడి ప్రథమ చికిత్సలో మెలుకువలు నేర్పించారు. కార్యక్రమంలో డా. ప్రేరణ, డా. శివతేజ, డా. మనిమరన్,హెూటల్ జనరల్ మేనేజర్ రాజేష్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్, కరుణ, లక్ష్మి,హెచ్ ఆర్ సూర్యనారాయణ రెడ్డి,అలయన్స్ క్లబ్స్ వైస్ గవర్నర్ అలై వనుం శ్రీనివాస్, స్వాతి హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు అలై కిరణ్ కుమార్, కార్యదర్శి అలై పెంకే గోవిందరాజు, అలై వనుం ఉపేంద్రనాథ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పంటలకు అపార నష్టం

విశాలాంధ్ర - ఆలమూరు : శనివారం మధ్యాహ్నం నుండి కురిసిన భారీ వర్షాలు, వీధులు గాలులకు వాణిజ్య పంటలకు అపార నష్టం వాటిల్లింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అరటి, మామిడి, జామ పాటలతో పాటు కూరగాయల పంటలకు భారీ స్థాయిలో ధ్వంసం అవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో అల్లాడు తున్నారు వాణిజ్య పంట్లతో పాటుగా మరి ఈ కూడా అపార నష్టం వాటిల్లినట్లు రైతులు తెలియజేశారు. చేతికి అందొచ్చిన పంటలు కళ్ళ ఎదుటి ధ్వంసం అవ్వటంతో తీవ్ర ఆందోళనకు గురయ్యారు. కొత్తపేట నియోజక వర్గం ఆలమూరు మండలం చెముదులంక, మడికి, మూలస్థాన అగ్రహారం లంకల్లో పంటలకు భారీగా నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు.

ప్రతి ఇంట సంక్షేమ పథకాల పంట

విశాలాంధ్ర - ఆలమూరు : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వ ప్రభుత్వ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు పొందుతుండడంతో ప్రజలందరూ ఆనందంగా ఉన్నారని కొత్తపేట ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం చెముదులంక సచివాలయం-2లో మండల వైకాపా కన్వీనర్ ఆ గ్రామ సర్పంచ్ తమ్మన శ్రీనివాసుతో కలిసి మూడవరోజు గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. అనంతరం రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయం-2 భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి గ్రామంలో గడప గడపకు పర్యటిస్తూ ఇంటింటికి అందుతున్న సంక్షేమ పథకాలు ప్రభుత్వ పాలన తీరుపై ప్రజాభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, దొండపాటి వెంకటేశ్వరరావు (బులిరెడ్డి), డాక్టర్ చల్లా ప్రభాకర రావు, దూలం రామలింగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు తమ్మన భాస్కరరావు, దూలం సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

మే దినోత్సవాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో-రాజమండ్రి: ప్రపంచ కార్మిక దినోత్సవం 137 మేడేను జిల్లాలో విజయవంతం చేయాలని కార్మికుల అడ్డాల దగ్గర ఎర్రజెండాలు ఎగరాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు , ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కుంద్రపు రాంబాబు పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మే డే ఏర్పాట్లు పై విస్తృత సమావేశం కె జ్యోతి రాజు అధ్యక్షతన జరిగింది. ముందుగా మధు మాట్లాడుతూ అమెరికా చికాగో నగరంలోని హే మార్కెట్ లో1886 మే1న సమ్మె చేయాలని నిర్ణయించిన ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య, సోషలిస్టు మరియు కార్మిక సంఘాల నాయకులు జరిపిన సమ్మె హే మార్కెట్ దగ్గర భారీ నిరసన ప్రదర్శనతో పాటు 8 గంటల పనిదినానికి కదం తొక్కిన కార్మికులపై పెట్టుబడిదారులు, గుండాలు, పోలీసులు జరిపిన తుపాకీ కాల్పుల్లో వందలాది మంది మరణించిన సందర్భంగా ఏరులై పారుతున్న కార్మికుల రక్తంలో ఎగిరేసిన జెండా అన్నారు. ప్రభుత్వం యజమానులను దిగి వచ్చేలా చేసిన ఆ ఎర్రజెండా ప్రపంచంలో మొదటి కార్మికుల విజయానికి చిహ్నంగా నేటివరకు మే1న ఆ అమరవీరుల మరణానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ మేడే జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వి. కొండలరావు, కార్మిక నాయకులు చినబాబు, గణేష్ కుమార్, రాంబాబు తదితరులు ప్రసంగించారు.

టీడీపీతోనే బీసీలకు ఆత్మగౌరవం

విశాలాంధ్ర-కాకినాడ : తెలుగుదేశం పార్టీ అంటేనే బడుగు, బలహీన వర్గాలకు అత్యధిక ఆత్మగౌరవాన్ని, ప్రాధా న్యతను కల్పించిందని ప్రస్తుతం వైకాపా ప్రభుత్వం బీసీలపై కక్షగట్టిందని పలువురు పేర్కొన్నారు. బీసీ సమస్యలపై సవివరంగా ఒక మేనిఫెస్టోను విడుదల చేస్తామని, వైకాపా ప్రభుత్వం తగ్గించిన రిజర్వేషన్ల శాతాన్ని పెంచుతామని పేర్కొన్నారు. శనివారం టిడిపి ఆధ్వర్యంలో బీసీ ఐక్య కార్యాచరణ రౌండ్ టేబుల్ సమావేశం నాయకులతో కలిసి కాకినాడలోని సూర్య కళామందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నిర్వహించగా వివిధ ప్రజా సంఘాలకు, రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన వారంతా అధికార వైకాపా ప్రభుత్వం బీసీల గొంతు నొక్కుతుందంటూ తమ ఆవేదనను వెలిబుచ్చారు. ఈ సమావేశానికి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి బీసీలే అండగా, బలంగా ఉన్నారని అందువల్ల బీసీ సమస్యలను అధ్యయనం చేసి త్వరలోనే ఒక మేనిఫెస్టోని తమ కమిటీ ఆధ్వర్యంలో తీసుకొస్తామన్నారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షత వహించగా నాయకులు యనమల రామకృష్ణుడు, కిమిడి కళా వెంకట్రావు, రెడ్డి సుబ్రమణ్యం, కెఎస్ జవహర్, దువ్వారపు రామారావు, బండారు సత్య నారాయణ మూర్తి, జ్యోతుల నవీన్ కుమార్, నిమ్మకాయల చినరాజప్ప, చిక్కాల రామచంద్రరావు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు హాజరయ్యారు.

రెడ్డిపల్లి సర్పంచ్‌కు సన్మానం

విశాలాంధ్ర-అమలాపురం : నీటి సమృద్ధి కలిగిన గ్రామ పంచాయతీగా రెడ్డిపల్లి ఎన్నిక కాబడి అవార్డు పొందిన రెడ్డిపల్లి పంచాయతీ సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్ దంపతులను పలువురు అభినందించి పూల మాలలతో ఘనంగా సత్కరించారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నారనిఅన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కట్టా సత్తిబాబు, స్వాతి,,వీఆర్వో దొరబాబు, గుత్తుల పార్థు, నల్లా సతీష్,రేలంగి శ్రీను,రేలంగి ఏసు, కరాటం గణపతి, కళ, వెంకటలక్ష్మి, రాజులపూడి మహేష్,ఎరుబండి నాగబాబు, లావణ్య, విజయలక్ష్మి, జ్యోతి, చంద్రకళ, కొల్లి శాంసన్, రేలంగి ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

కుడుపూడి చిట్టెబ్బాయి ద్వితీయ వర్ధంతి

విశాలాంధ్ర-అమలాపురం : హై స్కూల్ సెంటర్లో శనివారం మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టెబ్బాయి వర్ధంతి జరిగింది.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నాయకులు ప్రజాప్రతినిధులు చిట్టెబ్బాయి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్.ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ రావు, బొమ్మి ఇజ్రాయిల్. కుడుపూడి సత్య శైలజ, రెడ్డి సత్య నాగేంద్రమణి సత్యనారాయణ, సంసాని బుల్లినాని, చెల్లుబోయిన శ్రీనివాసరావు.మట్టపర్తి నాగేంద్ర, నాయకులు కార్యకర్తలు చిట్టిబ్బాయి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ధాన్యం రవాణా పై రైతుల ఆందోళన

విశాలాంధ్ర - సీతానగరం: ధాన్యం రవాణా పై రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో దాళ్వా ధాన్యం కోతలు జోరుగా సాగుతున్నాయి. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ జరుగుతున్న సంగతి అందరికీ తెలిసిందే. కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యం రవాణా చేయడానికి లారీలు అసోసియేషన్ ద్వారా మిల్లర్లు రైతులకు రవాణా సౌకర్యం కల్పించారు కానీ ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా వెయ్యి రూపాయలు అధికంగా చెల్లించాలి, బయట లారీలకు అనుమతి లేదు అసోసియేషన్ లారీలను మాత్రమే రైతులు ధాన్యం రవాణా చేయాలని షరతులు పెట్టడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనితో తహసీల్దారు సత్యనారాయణ రాజు అక్కడకు చేరుకొని ప్రభుత్వం నిర్ణయించిన ధర చెల్లించాలని రైతులకు ఇష్టమొచ్చిన లారీలను పెట్టుకోవచ్చు అని అన్నారు. దీనితో రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో వి అర్ ఓ నందిస్వకరావు, రైతులు పాల్గొన్నారు.

ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్

విశాలాంధ్ర - సీతానగరం: మళ్ళీ వార్తలో నిలిచిన సీతానగరం పోలీస్ స్టేషన్. సీతానగరం పోలీస్ స్టేషన్లో ఎస్ ఐగా విధులు నిర్వహిస్తున్న శుభ శేఖర్, హెడ్ కానిస్టేబుల్ లోవ కుమార్ లను జిల్లా ఎస్పీ సుదీర్ కుమార్ రెడ్డి సస్పెండ్ చేస్తూ అదేశాలు జారీ చేశారు. దీనిపై డి ఎస్ పి కడలి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామం వద్ద ఏప్రిల్ 24వ తేదీన ద్విచక్ర వాహనం పై 50 లీటర్ల సార అక్రమంగా రవాణా చేస్తూ ముగ్గురు వ్యక్తులు పట్టుబడ్డారు. వీరిలో దేవిపట్నం మండలం రవనపలెంకు చెందిన బొమ్మన వీరబాబు ఒక్కడే నిందితుడుగా చూపిస్తూ నారాయణ, పండులను తప్పించారని అన్నారు. ఈ కేసు పై ఎస్పీకి ఫిర్యాదు అందడంతో విచారణ జరిపించగా నేరం రుజువు కావడంతో వీరిరువురిని సస్పెండ్ చేశారని అన్నారు.

ఆల్ ఇండియా జేఈఈ టాపర్ రోహన్ శివ తేజ

విశాలాంధ్ర-కరప :కరప గ్రామానికి చెందిన వడ్డీ రోహన్ శివతేజ ఆల్ ఇండియా జేఈఈ పరీక్షలో 99.92 ఉత్తీర్ణతతో 952వ ర్యాంకు సాధించి టాపర్గా నిలిచారని వడ్డీ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా రోహన్ మాట్లాడుతూ మా తల్లిదండ్రులు స్వయంగా ఉపాధ్యాయులు కావడంతో ప్రిపరేషన్ లో మెలకువలు నేర్పుతూ కష్టపడి చదివే విధంగా ప్రోత్సహించారని రోహన్ శివతేజ తెలిపారు. ప్రతిష్టాత్మక ముంబై ఐఐటీలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ చదివి భవిష్యత్ తరాలకు ఉపయోగపడాలనేది తన చిరకాల స్వప్నమని రోహన్ శివతేజ తెలిపారు.

మేడే పోరాట స్ఫూర్తితో పోరాడండి

విశాలాంధ్ర-సామర్లకోట : మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, మే డే పోరాట స్ఫూర్తితో పోరా డాలని, కార్మిక హక్కుల కై మేడే ను జయప్రదం చేయాలని మునిసిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ పిలుపునిచ్చారు ,వారు మాట్లాడుతూ పెట్టుబడిదారుల మెడలు వంచి ఎనిమిది గంటల పని విధానం సాధించుకున్న అంతర్జాతీయ కార్మికుల హక్కుల దినోత్సవం మేడే జయప్రదం చేయాలని కార్మికులకు పిలిపిం చారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం కాకుండా కాపాడుకోవాలని,భవన నిర్మాణ సంక్షేమ పథకాలను అమలు చేయాలని,హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని కోరారు.కేంద్రంలోని మోడీగారి ప్రభుత్వం నలబై నాలుగు కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్లుగా సవరణల చేసి కార్మికుల గొంతులపై కార్పొరేట్ కంపెనీల కాళ్లతో తొక్కేయడాన్ని ఏఐటీయుసీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. మేడే పురస్కరించుకుని నగరంలో ర్యాలీ బహిరంగ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు పి. సత్యనారాయణ , కె బోడకొండ , బొత్స శ్రీను, కశింకోట కిషోర్ , ఆనందరావు మంగ తదితరులు ప్రసంగించారు.

గందరగోళం నడుమ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర-సామర్లకోట :సామర్లకోట మున్సిపాలిటీలో గందరగోళ పరిస్థితుల్లో కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వార్డులోని ప్రజా సమస్యలపై చర్చించేం దుకు జీరో అవర్ ను ఇవ్వాలని పలువురు కౌన్సిలర్లు చైర్పర్సన్ కోరారు. మొదట ఏజెండా అంశా లపై చర్చ జరగాలని తదుపరి జీరో అవర్ కు సమయం ఇవ్వడం జరుగుతుందని చైర్పర్సన్ స్పష్టం చేశారు. దానితో సీనియర్ కౌన్సిలర్ పితాని కృష్ణ మాట్లాడుతూ మున్సిపాలిటీలో స్టాండింగ్ కౌన్సిల్ గా ఎవరు విధులు నిర్వహిస్తున్నారని ప్రశ్నిస్తూ ఆయన ఒక్కసారి కూడా కౌన్సిల్ సమావేశానికి ఎందుకు హాజరు కావడం లేదని అధికారులను ప్రశ్నించారు. దానికి మరో సీనియర్ కౌన్సిలర్ ఆవాల లక్ష్మీనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోసెస్ లు మాట్లాడుతూ స్టాండింగ్ కౌన్సిల్ గా ఉన్న శ్రీకాకుళపు గోపి ఇప్పటివరకు కౌన్సిల్ సమావేశానికి ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. అలాగే నెలకు రూ. 15వేలు గౌరవ వేతనం తీసుకుంటూ మున్సిపాలిటీకి చెందిన కేసులు విష యంలో వాదించిన కేసు ప్రతిదానికి ఆదనంగా ఫీజులు తీసుకోవడం ఎంతవరకు సబవని వారు అధికారులను ప్రశ్నించారు. ప్రతి కేసుకు డబ్బులు తీసుకుంటే ఇక గౌరవ వేతనం ఎందుకు చెల్లించాలని ప్రశ్నిస్తూ గతంలో పనిచేసిన స్టాండింగ్ కౌన్సిల్ ఎవరు ఈ విధంగా రెండుసార్లు లబ్ధి పొందలేదని దీనిలో ఏదో ఒకటి మాత్రమే అమలు చేయాలని తీర్మానిస్తూ అధికారులకు సూచించారు. అలాగే ఇటీవల కాలంలో బలుసుల పేటలో చర్చి గోడ కూలి ఇద్దరు దుర్మరణం పాలవగా చర్చి నిర్మాణానికి సంబంధించి ఎలాంటి అనుమతులు యజమానులు పొందారు అనే అంశంపై తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ బలుసు వాసు అధికారులను ప్రశ్నిస్తూ చైర్ పర్సన్ పోడియం ముందు బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. అయినప్పటికీ ఆయన నిరసనను పట్టించుకోకుండా ఎజెండా అంశాలను చదివే కార్యక్రమంలో అధికా రులు ముందుకు కొనసాగడంతో సమావేశం రసా బసగా మారింది. దానితో టౌన్ ప్లానింగ్ అధికారి ఫణికుమార్ జోక్యం చేసుకొని చర్చి నిర్మాణం యజమానులు కొత్తగా చేపట్టడం లేదన్నారు. ఇదివరకే ఉన్న చర్చికి మరమ్మత్తుల రూపంలో పాత గోడలు తీసి నిర్మించుకుంటు న్నందున దానికి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. నిపుణులైన సిబ్బందితో పనులు చేపట్టాల్సి ఉండగా ఎలాంటి అవగాహన లేని సాధారణ కూలీలు, ఎలాంటి పరిజ్ఞానం లేకుండా పనులు చేపట్టడం వలన ప్రమాదం సంభవించిందని ప్రమాదానికి టౌన్ ప్లానింగ్ కు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. అయినప్పటికీ చర్చి యజమానులు మృతుల కుటుంబాలకు న్యాయం చేసినందున సమస్య సమసిపోయిం దని ఆయన స్పష్టం చేశారు. త్రాగునీటి విషయంలో 28వ వార్డు కౌన్సిలర్ కరణం రాజకుమార్ మాట్లాడుతూ తమ వార్డులోని గణపతినగరం వాటర్ ట్యాంకుల వద్దకు ఉన్న మున్సిపాలిటీ రక్షిత మంచినీటి ప్లాంట్ మోటార్లు రిపేరుకు గురై వినియోగంలో లేకుండా ఉన్నందున దానికి రిపేర్లు చేపట్టాలని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తెచ్చిన రిపేర్లు చేపట్టడం లేదన్నారు. కేవలం రూ. 30 వేల రూపాయలు ఖర్చు చేస్తే ప్లాంట్ వినియోగంలోనికి వచ్చి ప్రజలకు రక్షిత నీరందే అవకాశం ఉన్నందున దానిపై దృష్టి పెట్టాలని ఆయన ధ్వజమెత్తారు. ఇంకా వార్డుల్లో నెలకొన్న పలు సమస్యలపై పలువురు కౌన్సిలర్లు అధికారులను నిలదీశారు సమావేశం చివర్లో పలువురు హౌసింగ్ లబ్ధిదారులు చైర్పర్సన్ పోడియం వద్దకు వచ్చి గతంలో తమకు ఇళ్ళ పట్టాలు ఇచ్చి స్థలాలు చూపించనందున తమకు ఇళ్ళ స్థలాలు అప్పగించాలని కోరుతూ చైర్పర్సన్ కు వినతిపత్రం అందజేశారు. అయితే నాలుగు రోజుల్లో లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను చూపించే ఏర్పాటు చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, అన్ని శాఖల అధికారులు, అందరూ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వేంకటేశ్వరుని ఆదాయం రూ.17,38,993

విశాలాంధ్ర-ఆత్రేయపురం : శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయానికి కోనసీమ తిరుపతి వాడపల్లి శనివారం వేలసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వేకువజామునే సుప్రభాతసేవతో తొలిహారతి నిర్వహించారు. మరికొంతమంది భక్తులు రాత్రివేళలో కాలినడకన సుదూరప్రాంతాల నుంచి నడిచి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. గోదావరిలో పుణ్యస్నానాలాచరించి తలనీలాలు సమర్పించి ఉభయ తెలుగు రాష్ట్రాలనుంచి వచ్చిన భక్తులు మడవీధుల్లో ఏడు ప్రదక్షిణలు చేసి క్యూలైన్లలో నిల్చుని స్వామివారి దర్శనం చేసుకున్నారు.ఆలయ ప్రాంగణం గోవిందనామస్మరణతో మార్మోగి పోయింది. వివిధ సేవల ద్వారా శనివారం ఒక్కరోజు ఆదాయం రూ.17,38,993 వచ్చిందని ఈఓ సత్యనారాయణరాజు, దేవస్థానం చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు తెలిపారు. శ్రీరాజరాజేశ్వరి కూచిపూడి నృత్యకళాశాల కొంతమూరుచే నృత్యప్రదర్శనతో అలరించారు.

5న కొవ్వూరులో సీఎం వైయస్ జగన్ పర్యటన

విశాలాంధ్ర - కొవ్వూరు: మే 5 వ తేదీ శుక్రవారం కొవ్వూరులో "వలంటీర్ కు వందనం" రాష్ట్ర స్థాయి వేడుకలు అత్యంత పటి ష్టంగా నిర్వహించడంలో శాఖల మధ్య సమన్వయం సాధించడం ముఖ్యం అని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. మాధవీలత స్పష్టం చేశారు. శనివారం స్థానిక కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో సిఎం పర్యటన పై జిల్లా, డివిజన్, మండల వారిగా ముందస్తు కార్యాచరణ పై కలెక్టర్ కె.మాధవీలత, జేసీ ఎన్. తేజ్ భరత్, డి ఆర్వో జీ. నరసింహం లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్వో జీ. నరసింహులు, ఆర్డీవోలు ఎస్. మల్లిబాబు, ఎ. చైత్ర వర్షిణి, డిసిహెచ్ఓ డాక్టర్ ఎం. సనత్ కుమారి, సీపీఓ కె.ప్రకాష్ రావు, డ్వామా పీ డి జిఎస్ రామగోపాల్, డి. పి. ఓ, పి. జగదాంబ, జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి, కే.కృష్ణా రావు, డి ఎల్ డిఓ పి. వీణా దేవి, డీఎస్ ఓ పి. ప్రసాద రావు, పలువురు జిల్లా శాఖా అధికారులు , తది తరులు పాల్గొన్నారు.

ప్రజల మనస్సు చూరగొన్న వ్యక్తి జగన్

విశాలాంధ్ర - రాజానగరం : భారతదేశ చరిత్రలో ఏ సీఎం చెయ్యని విధంగా పాలన అందించి ప్రజల మనస్సు చూరగొన్న ఏకైక వ్యక్తి జగన్ అని తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు, శాసనసభ్యులు జక్కంపూడి రాజా అన్నారు. మండల కేంద్రమైన రాజానగరం వైసీపీ కార్యాల యంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం, అవినీతి రహిత పాలన అందించడమే లక్ష్యంగా జగన్ సర్కార్ పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మక మార్పు తీసుకువచ్చి దళారి వ్యవస్థకు అడ్డుకట్ట వేసేందుకు డిబిటి విధానంతో కేవలం ఒక్క బటన్ నొకడం ద్వారా లబ్ధిదారుల ఖాతాలో సంక్షేమ పథకాల సొమ్ములు నేరుగా వెళ్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు పాలనకు జగన్ పాలనకు మధ్య వ్యత్యాసాన్ని వివరించారు. నియోజకవర్గంలో సుమారు 94,492 గడపలు ఉంటే, ఇప్పటికే 83,385 గడపల తలుపు తట్టి, ప్రజల నాడిని తెలుసుకునే ప్రయత్నం చేశామన్నారు. అనంతరం ప్రజా మద్దతు పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మందారపు సీతారత్నం వీర్రాజు, జడ్పీటీసీ సభ్యులు వాసంశెట్టి పెద్ద వెంకన్న,పార్టీ మండల కన్వీనర్ దూలం పెద్ద, ఎస్ఎస్ డెవలపర్స్ అధినేత దూలం చిన్న, నియోజకవర్గ పరిశీలకులు రాజశేఖర్, పి.హెచ్.సి చైర్మన్ ప్రగడ చక్రి, దివాన్ చెరువు సొసైటీ చైర్మన్ గంగిశెట్టి సోమేశ్వరరావు, నాయకులు వేమగిరి కృష్ణ, ఆనందాసు సాయిరాం, కొల్లి వీర్రాజు, ఆకుల శ్రీనివాస్, వాడ్రేవు శ్రీనివాసరావు, ఇలాపకుర్తి కామేశ్వరరావు, గండి నాని బాబు, సర్పంచ్ కుండేటి ప్రసాద్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న దివ్య కళ్యాణ మహెూత్సవం

విశాలాంధ్ర - అనపర్తి : స్థానిక కెనాల్ రోడ్డు లోని స్టేట్ బ్యాంక్ ఎదురుగా ఉన్న ఏడు వాహనాల వెంకన్న గా ప్రసిద్ధిగాంచిన శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి పాంచాహనిక (ఐదు రోజుల కళ్యాణ) మహెూత్సవం మే 1న రాత్రి 7 గంట నుండి జరుగుతుందని కమిటీ తెలిపింది. ఆలయ ఆవరణలో అయలూరి నాగ వెంకట భోగేశ్వర శర్మ బ్రహ్మత్వంలో ఎస్‌విఆర్ ఫ్రూట్స్ కంపెనీ నిర్వ హణలో అత్యంత వైభవంగా కళ్యాణ మహెూత్సవం జరుగుతుందని కమిటీ తెలిపింది. కళ్యాణ మహెూత్సవం అనంతరం అంతరాలయ దర్శనం (శ్రీ స్వామి అమ్మవార్ల పాద స్పర్శ దర్శనం) భక్తులందరికీ కల్పించబడుతుందని తెలిపారు. కల్యాణ తలంబ్రాలు వివాహము, సంతానము, విద్య, వ్యాపారం, ఆరోగ్యం, గృహ యోగ్యత కలుగజేస్తాయని కమిటీ తెలిపింది. స్వామి, అమ్మవార్లకు పంచె, కండువా, రవిక, పసుపు, కుంకుమ, గాజులు భక్తులు సమర్పించుకోవచ్చని తెలిపారు.

జీర్ణోద్ధరణ మహా సంప్రోక్షణ

విశాలాంధ్ర - అనపర్తి : పొలమూరు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మదన గోపాల స్వామి దివ్య ఆలయ జీర్ణోద్ధరణ మహా సంప్రోక్షణ బ్రహ్మశ్రీ మిక్కిలి దుర్గయ్య శాస్త్రి పర్యవేక్షణలో ప్రొఫెసర్ వేదాంతం శ్రీ భట్టాచార్యుల ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు సంకల్ప దీక్ష కంకణం, అనుజ్ఞ, ఆచార్య ఋత్విక్ గణం, ఆజస్ర దీపారాధన, విశ్వక్సేన పూజ, పంచాంగ ఆరాధన, కంకణ ధారణ, అకల్మష హెూమం, శాంతి హెూమం, యాజమాన ఆశీర్వచనం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ సత్తి సూరారెడ్డి విజయమణి దంపతులు, జెడ్పి మాజీ ప్రతిపక్ష నాయకులు సత్తి రామారెడ్డి, ఏఎంసి చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ సత్తి కనకారెడ్డి, సత్తి శ్రీనివాసరెడ్డి రమా, సత్తి బ్రహ్మారెడ్డి గంగా పార్వతి తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Known to all that applicant **CHUNDURI CHANDRA SEKHAR,** S/o. Kasi Vishvanadham and Co-Applicant **CHUNDURI VENKATA GRUHA KALAPANA,** W/o Chunduri Chandra Sekhar and Chunduri Satya Santhosh S/o Chunduri Chandra Sekhar and have been sanctioned a Housing Loan by **REPCO HOME FINANCE LTD.,** for Plot Purchase

East Godavari District, Rajahmundry District Registrar office and jurisdiction, Rajahmundry Muncipal Corporation Area, 9th Ward, Seethampeta, T.S.No. 122 bearing Door No.17-23-5, Assesment No.10640179231 which is an extent of 151-66 Square Yards of Vacant site bounded by:

East :**Remaining site of this number 60.0" Feet**
South :**Municipal Conservancy line 22.9" Feet**
West :**House wall of Indraganti Janardhana Rao 60.0" Feet**
North :**Road 22.9" Feet**

Within the above said boundaries which is an extent of 151-66 Square yards of site or 126-80 Square Meters of Vacant site with all easumentary rights.is in favor of **CHUNDURI CHANDRA SEKHAR** and the same to mortgaged by **CHUNDURI CHANDRA SEKHAR** of **REPCO HOME FINANCE LTD.,** Rajahmundry Branch to avail Housing loan for Plot Purchase Rs.27,00,000/- anybody having interest or claims over the property shall intimate to us with in 7 days from the date of this publication inwriting.

MURALI KRISHNA P,
Advocate
Office : D No.10-09-15, Opp Post Office,
Gowthami Nagar, Kovvur.

విద్యార్థులకు మంచి విద్యను అందించండి

విశాలాంధ్ర - కలిదిండి: విద్యార్థుల అభ్యున్నతికి మంచి విద్యను అందించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోని పడమట పాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన శశి హైస్కూల్ కు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేసి వారి ఉజ్వల భవిష్యత్ కు బంగారు బాట వేసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి అన్నారు. విద్యార్థులు రోడ్డు వెంబడి వెళ్లేటప్పుడు క్రమ పద్ధతి పాటించేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యనారాయణ రాజు, జెడ్పీటీసీ బొర్రా సత్యవతి, ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, వైస్ ఎంపీపీ కట్ట నాగలక్ష్మి, ఏఎంసి వైస్ చైర్మన్ పాము రవికుమార్, సర్పంచి సాన మీనా సరస్వతి, వెంకట రామారావు, పిఏసిఎస్ చైర్మన్ ఊర. కళ్యాణి, శ్రీధర్, సిహెచ్. బాలకృష్ణ, వాసు, జి. ఫణి, నున్న. కృష్ణ బాబు, అనపర్తి బడ్డికాసులు, బత్తిన. ఉమామహేశ్వరరావు, ఉదయ్ శంకర్ మాస్టారు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చదవటం మాకిష్టం

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: సోమవారం నుండి ప్రారంభం కానున్న వేసవి సెలవుల్లో కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఉత్తర్వుల మేరకు శ్రీ హై స్కూల్ కుంతలగూడెం పాఠశాలలో చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్టు ప్రధానోపాధ్యాయులు రాయపూడి వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా 3వ తరగతి నుండి 8 తరగతి చదివే బాల బాలికలు అందరికీ 5చొప్పున గ్రంథాలయ పుస్తకాలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేసవి సెలవు నందు ఈ గ్రంథాలయ పుస్తకాల ను తల్లిదండ్రుల వద్ద బిగ్గరగా చదవాలని సూచించారు.తద్వారా సొంతంగా కథలు తయారు చేయడం, కథను ఊహించటం, చదవడం రాయడం ,బొమ్మల గీయటం వంటి సృజనాత్మక కృత్యాలను తీరిక సమయంలో అభ్యసిస్తారని వెంకటరమణ తెలిపారు. వీరు ఎంతవరకు నేర్చుకున్నారు, కథలను ఎంతవరకు అవగాహన చేసుకున్నారు, తదితర అంశాలను ఉపాధ్యాయులు ,ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షిస్తారు.

పాలకొల్లు మేమే గెలుస్తాం

విశాలాంధ్ర-పాలకొల్లు: రాబోయే ఎన్నికల్లో, పాలకొల్లు నియోజకవర్గంలో వైసిపి జెండా ఎగరవేయడం ఖాయమని జడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్ అన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో ఎప్పుడు లేని విధంగా భారీ మెజార్టీతో గెలుస్తామని ఆయన స్పష్టం చేశారు. శనివారం పాలకొల్లు వైసిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి మహోత్సవం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీ చక్ర సాహిత వాసవి కన్యక పరమేశ్వరి అమ్మ వారి ఆలయం వద్ద అమ్మవారి జయంతి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి మహోత్సవంలో 102 మంది మహిళలు ఊరేగింపు కొనసాగించారు. విఘ్నేశ్వరుడి పూజ, మండపారాధన, అమ్మవారి కలశ అవగాహన, పంచామృత అభిషేకాలు, కుంకుమ పూజ, పారాయణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జయంతి కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఏఏసి అసెస్మెంట్ ప్రోగ్రాం

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐక్యూఏసి ఆధ్వర్యంలో ఎన్ఏఏసి అసెస్మెంట్ పైన ఓరియంటేషన్ ప్రోగ్రాం శనివారం నిర్వహించినట్టు ఇన్చార్జి ప్రిన్సిపల్ పి.మధురాజు తెలిపారు. రిసోర్స్ పర్సన్ గా డాక్టర్ వణుకూరు శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల రంపచోడవరం వ్యవహరించారని ఆయన అన్నారు. ఎన్ఏఏసి వర్క్ కు సంబంధించిన ఏడు క్రైటీరియన్స్ గురించి వివరాత్మకంగా విశ్లేషించడం జరిగిందని ఆయన తెలిపారు. తెలుగు శాఖ అధ్వర్యంలో మహకవి శ్రీ శ్రీ జయంతిని నిర్వహించారు. ఈ సమావేశంలో ఐక్యూఏస్సీ కోఆర్డినేటర్ డాక్టర్ డాక్టర్ టి. అక్కిరాజు , డాక్టర్ జి వెంకట్రావు, వెంకన్న బాబు, డాక్టర్ సిహెచ్ చైతన్య షేక్ పర్వీన్, బాల మణికంఠ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థిని వై హారిక, శ్రీ శ్రీ కవిత్వాన్ని మహాప్రస్థానాన్ని చదివి వినిపించింది.

నాగరాజుకు సన్మానం

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండల ఎంపీటీసీ ఛాంబర్ అధ్యక్షులుగా ఎన్నికైన బండారు నాగరాజును శనివారం ఉంగుటూరు మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అధికారులు బండారు నాగరాజును పూలమాలలు వేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు సింగిరెడ్డి సూర్యనారాయణ ఏఎంసి మాజీ చైర్మన్ మరడ రమావతి, ఈవోపీఆర్డి షేక్ సంసిద్ధం, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

నిధులు వినియోగంపై తల్లిదండ్రులకు అవగాహన

విశాలాంధ్ర - పాలకొల్లు : పాలకొల్లు పట్టణ పరిధిలో ఉన్న జీ. వీ. యస్. వి. ఆర్. యం ప్రాథమిక పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల కమిటీ సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల నిధులు వినియోగంపై తల్లిదండ్రులకు అవగాహన పెంచి, బడి ఈడు పిల్లలను బడిలో చేర్చేటట్లుగా కృషి చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు త్రిమూర్తులు, శశికళ, చంద్రకళ, బొక్క భవాని దుర్గ పాల్గొన్నారు.

ఎన్నికల మేనిఫెస్టో నూరు శాతం అమలు చేశాం

విశాలాంధ్ర,జంగారెడ్డిగూడెం: ఎన్నికల మేనిఫెస్టోని నూరు శాతం అమలు చేశామని చింతలపూడి శాసనసభ్యులు ఉన్నమట్ల ఎలిజా అన్నారు.నమ్మకం నువ్వే జగన్ శనివారంతో ముగిసిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు, సభ్యులు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీలకతీతంగా ప్రజలకు మేలు చేయడం జరిగిందని, టీడీపీ నాయకులు ఏమి చేశారని సెల్ఫీలు తీసుకుంటున్నారని ఎద్దేవా చేశారు.సెల్ఫీలు తీసుకోవాలంటే నూటికి నూరు శాతం మ్యానిఫెస్టో అమలు చేసిన తమ పార్టీ నాయకులు తీసుకోవాల్సిన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి,ఎంపీపీ కొడమ జ్యోతి,చింతలపూడి మార్కెట్ కమిటీ చైర్మన్ జగ్గవరపు జానకి రెడ్డి,జెడ్పీటీసీ పొల్నాటి బాబ్జీ,పామర్రు నియోజకవర్గ పరిశీలకులు మండవల్లి విజయ సారథి, శ్రీ శిశు సంక్షేమ శాఖ రీజియన్ చైర్ పర్సన్ వందనపు సాయి బాల పద్మ, వైసిపి అధ్యక్షులు పి.పి.ఎన్.చంద్ర రావు,మండల వైసిపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు,వైసిపీ యూత్ అధ్యక్షులు చల్లా గిరిబాబు గౌడ్,నాయకులు చలమల శ్రీనివాస్,గురజాల పార్థ సారథి,పలు గ్రామాల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులపై వివక్షచూపితే చర్యలు

- జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర ఏలూరు: జిల్లాలో ఉన్న విభిన్న ప్రతిభావంతుల వివరాలతో కూడిన డేటాబేస్ ను రూపొందించాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో శనివారం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి సమన్వయ కమిటీ తొలిసమావేశం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ చట్టంద్వారా దివ్యాంగులకు కల్పించిన హక్కులను అమలు చేయడంతోపాటు వారి సంక్షేమానికి సమన్వయ కమిటీ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోవున్న వివిధ ప్రతిభావంతులకు సంబంధించిన మొబైల్ నెంబరు, వాట్సాప్, ఇ-మెయిల్, తదితర వివరాలతో డేటాబేస్ ను రూపొందించాలన్నారు. ఇందుకు ఎన్ఐసి నుంచి సాంకేతిక సహాయతను అందిస్తామన్నారు. డేటాబేస్ రూపొందించడం వలన పటిష్టమైన కమ్యూనికేషన్ సౌకర్యం కలుగుతుందని తద్వారా దివ్యాంగులకు సంబంధించిన నోటిఫికేషన్ నుంచి మిగిలిన ప్రతి సమాచారం వారికి అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల్లో రెండు ప్రత్యేక పదకులను వారికి కేటాయించాలనే నిబంధనలను అమలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిని కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగులపై వివక్షత చూపితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. రాజేశ్వరి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమంలో భాగంగా డిఎల్ఎస్ఎ ద్వారా గత 4 నెలల్లో ప్రత్యేకంగా దివ్యాంగులకోసం 11 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ సంబంధించి అవగాహన శిబిరాలను కూడా తమ కార్యక్రమాలతో జోడించి నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సమావేశంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఇంఛార్జి ఏడి జి.వి. సత్యనారాయణ, కమిటీ సభ్యులు యం. మాధవీలత, డొమినిక్ డా. యం. లక్ష్మీపతి, జానంపేట డిసేబ్డ్ స్పెషల్ స్కూల్ ఫర్ హియరింగ్ ప్రిన్సిపాల్, పరివర్తన్ ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరెడ్డి, డిఎంహెచ్ఓ డా. డి. ఆశ, పంచాయితీరాజ్ ఎస్ ఇ చంద్రభూషన్ రెడ్డి, డిఆర్డిఏ పిడి విజయరాజు, డిఐఒ ఎన్ వి రవిసాగర్, జిజిహెచ్ ఆర్ ఎంఓ, శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఎస్ ఇ భాస్కరరావు, ఐసిడిఎస్ పిడి పద్మావతి, ఎల్ డిఎం డి. వినోద్, స్కిల్ డెవలప్ మెంట్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

గందరగోళంగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండల సర్వసభ్య సమావేశం శనివారం గందరగోళంగా సాగింది. మండల సమావేశం ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించి పలు సమస్యల పై నిలదీశారు. గ్రామపంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని ఒక రూపాయి ఉండడం లేదు, కరెంట్ బిల్లులు కట్టలేకపోతున్నాం, రోడ్డు లేవు అంటూ అధికార పార్టీకి చెందిన సర్పంచులు మండల సమావేశంలో అధికారులను నిలదీశారు. వెల్లమిల్లి సర్పంచ్ చెక్కా కుమార్ రాజు మాట్లాడుతూ గ్రామానికి డ్రైనేజీ సమస్య ఉందని, ఈ సమస్య పరిష్కరించకపోతే గ్రామానికి వస్తే ఎమ్మెల్యేలను ప్రజలు నిలదీయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా డ్రైనేజీ సమస్యను తీర్చాలని ఆయన కోరారు. ఉప్పాకపాడు జనసేన సభ్యుడు ఇంటి మంగరాజు మాట్లాడుతూ జల జీవన మిషన్లో మంచినీటి కలెక్షన్ ఉచితంగా ఇస్తానని చెప్పారు కానీ డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ప్రశ్నిస్తే నాపై కేసులు పెట్టారని మంగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు ఎవరు తీసుకున్నారు చెప్పండి వారిపై చర్య తీసుకుంటామని ఎంపీపీ శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ జయలక్ష్మి ప్రశ్నించారు. దీనిపై వివరణ చేస్తామన్నారు. దీంతో సమావేశం కొద్దిసేపు రసాభాసగా కొనసాగింది. ఉంగుటూరు ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి మాట్లాడుతూ మండల సమావేశానికి ప్రజా ప్రతినిధులు టైం కు వస్తున్నారని, అధికారులు మాత్రం ఆలస్యంగా వస్తున్నారని ఆమె అసహనం వ్యక్తం చేశారు. సమావేశం అయ్యేవరకు ఉండాలని సూచించారు. నీలాద్రి పురం సర్పంచి చదలవాడ రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఒగిపోయిందన్నారు. ఉంగుటూరు పంచాయతీ కొత్త గూడెం వెళ్లే రహదారులు విద్యుత్కు సంబంధించి కేబుల్ లేకపోవడం వలన వీధిలైట్లు వెలగడం లేదని సమావేశంలో ఓ సర్పంచ్ పేర్కొన్నారు. ఇది ఉంగుటూరు పంచాయతీకి వర్తిస్తుందని ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని నాచుగుంటపురం విద్యుత్తు ఏఈ శ్రీరామ్ అన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు కొరిపల్లి జయలక్ష్మి మాట్లాడుతూ జెడ్పీటీసీ నిధులతో మండలంలో రహదారుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. డిప్యూటీ తహసీల్దార్ టి పోతురాజు మాట్లాడుతూ ఇళ్ల స్థలాలకు సంబంధించి కొందరు వ్యక్తులు కోర్టులో కేసు వేయటంతో స్థలాలు ఇవ్వడానికి ఇబ్బంది కలిగిందన్నారు. ఉంగుటూరు పశు గణాంక అధికారి డాక్టర్ మల్లిఖార్జున రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో పశువులను చాలా జాగ్రత్తగా చూసుకోవాలని, పశువులను చల్లటి వాతావరణంలో ఉంచాలన్నారు. హౌసింగ్ ఏఈ సురేష్ బాబు మాట్లాడుతూ హౌసింగ్ కాలనీలో విద్యుత్తు వైర్లు ప్రమాద భరితముగా ఉంటే విద్యుత్ శాఖ వారు స్తంభాలు మార్చడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు సింగిరెడ్డి సూర్యనారాయణ, సర్పంచులు తమ్మిన శ్రీనివాస్, ఏలేటి సునీత సురేష్ బాబు, కంకట పద్మ లీల, ఎంపీటీసీ సభ్యుల సంఘ రాంబాబు, బందారు నాగరాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మే 1, 2 ,3 తేదీల్లో ఫుట్బాల్ లీగ్ ఛాంపియన్ షిప్

విశాలాంధ్ర -భీమవరం: భీమవరం ఫుటబాల్ లీగ్ ఛాంపియన్ షిప్ 2023 పోటీలను మే 1, 2 ,3 తేదీల్లో ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో, పశ్చిమగోదావరి జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ తో కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.జగపతి రాజు తెలిపారు. శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత వర్మ ఫుట్బాల్ ఛాంపియన్ షిప్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి సత్యనారాయణ రాజు, పశ్చిమగోదావరి జిల్లా ఫుటబాల్ అసోసియేషన్ అధ్యక్షులు వేమిరెడ్డి హరికృష్ణ లు మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా ఏర్పాటు అయిన తర్వాత జిల్లా అసోసియేషన్ నూతనంగా ఏర్పాటయిందన్నారు. జిల్లాలో ప్రప్రథమంగా ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలతో కలిసి జిల్లాస్థాయి ఫుటబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు క్రీడాకారులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ చిక్కాల హరి మోహన్ , విద్యార్థి కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

రంగా సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-టి నరసాపురం: వంగవీటి మోహన్ రంగా సేవలు చిరస్మరణీయం అని డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు తెలిపారు. బొర్రంపాలెం గ్రామంలో దాత సాధనాల నరసింహ రావు నూతనంగా ఏర్పాటు చేసిన వంగవీటి మోహన్ రంగా విగ్రహాన్ని శనివారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి రంగా అన్నారు. రంగా భౌతికంగా దూరమైనా ఆయన ఆశయాలు అన్ని వర్గాల ప్రజలు కొనసాగించడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొత్త ప్రకాష్ బాబు,తోట లక్ష్మీనారాయణ, కరాటం కృష్ణ స్వరూప్,మధ్యాహ్నపు చిన పెంటా రావు, కుంజాల సత్యనారాయణ, తొమ్మిదేళ్ళ శ్రీను, జంగాల సత్యనారాయణ, పొజుల ఉదయ్, కలపర్తి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో ద్వారకా తిరుమల గురుకుల పాఠశాల ప్రథమ స్థానం

విశాలాంధ్ర-ద్వారకాతిరుమల: ఇంటర్ పరీక్ష ఫలితాలలో ద్వారకాతిరుమలలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోనే ఇంటర్ ఫలితాలలో ప్రథమ స్థానం సాధించిందని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జెజావా రాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం 77 శాతం, ద్వితీయ93.2 శాతం సాధించినట్లు తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలకు దీటుగా గురుకుల విద్యార్థులు ఫలితాలు సాధించడం పట్ల విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

విశాలాంధ్ర - కుక్కునూరు : ఈ విద్యా సంవత్సరంలో ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరాలు చదివి ఫెయిల్ అయిన విద్యార్థులకు కుక్కునూరు జూనియర్ కళాశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించడానికి అనుమతి ఇచ్చిందని ఈ అవకాశాన్ని ఫెయిల్ అయిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కుక్కునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఖాసిం పీర్ తెలిపారు. మే 1వతేదీ నుండి 20వ తేదీ వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

నేటినుండి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-ద్వారకాతిరుమల : ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారి వైశాఖమాస తిరుకళ్యాణ మహోత్సవాలు ఆదివారం నుంచి శాస్త్రోక్తంగా ప్రారంభం కానున్నాయి. ఉదయం 9గంటలకు శ్రీస్వామివారిని అమ్మవార్లను పెండ్లికుమారుడిగాను, పెండ్లి కుమార్తెలు గాను చేయడంతో ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. 1న ధ్వజారోహణం, 2న సూర్యప్రభ, చంద్రప్రభ వాహనాలపై గ్రామోత్సవం, 3న ఎదుర్కోలు ఉత్సవం, 4న రాత్రి 9గంటలకు శ్రీస్వామివారి దివ్య కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుంది. 5వతేదీ రాత్రి 7గంటల నుండి రథోత్సవం నిర్వహిస్తామని ఈవో తెలిపారు. కళ్యాణమహోత్సవాన్ని పురస్కరించుకుని ఇప్పటికే ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉత్సవ ఏర్పాట్లు అన్ని పూర్తి అయ్యాయని, కళ్యాణాన్ని వీక్షించడానికి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ కార్యనిర్వాహణాధికారి వేండ్ర త్రినాధరావు తెలిపారు.

వర్షానికి తడిసిన ధాన్యం బస్తాలు

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలంలో శనివారం అకస్మాత్తుగా కురిసిన వర్షం వలన రోడ్లపై ఆరబోసిన ధాన్యం రాశులు ధాన్యం బస్తాలు తడిసి ముద్దయ్యాయి. ఆరుగాలం పండించే శ్రమించిన పంట చేతికొచ్చిన దశలో అకస్మాత్తుగా రైతుల ఆందోళన చెందారు. దాన్యం రాశులపై రైతులు పరదాలు కప్పుతున్నారు. వర్షం వలన బస్తాకు వంద రూపాయలు పైన నష్టం జరుగుతుందని రైతులు అంటున్నారు. అధికారులు గోనె సంచులు ఇచ్చి ధాన్యం రవాణాకు లారీ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

విశాలాంధ్ర - ముదినేపల్లి : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నిర్వహించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పేర్కొన్నారు. ముదినేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో నాడు - నేడు పథకం క్రింద రూ. 45.20 లక్షల వ్యయంతో నిర్మించిన 5 అదనపు తరగతి గదులను ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి బిడ్డను చదివించాలనే ఆర్థిక పరిణతి కల్పించి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని హంగులు కలుగజేసిన ముఖ్యమంత్రి జగన్ అభినందనీయుడన్నారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఉన్నత ప్రమాణాలతో కూడిన సౌకర్యాలు, విద్యా కానుక, విద్యా దీవెన, నాడు - నేడు పథకాలు చారిత్రాత్మకమైనవన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ, నిమ్మగడ్డ బిక్షాలు, ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ ఈడే వెంకటేశ్వరమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకివీడు నగర పంచాయతీ కమిషనర్గా కృష్ణమోహన్

విశాలాంధ్ర-ఆకివీడు : ఆకివీడు నగర పంచాయతీ నూతన కమిషనర్ గా జి కృష్ణమోహన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (వర్డేశ్వరం) నుంచి ఆయన ఇక్కడకు బదిలీపై వచ్చారు. గతంలో కృష్ణమోహన్ ఆముదాల వలస, పెద్దాపురం, నిడదవోలు, ఏలేశ్వరం లలో కమిషనర్ గా విధులు నిర్వర్తించారు. గత రెండేళ్ల నుంచి డైరెక్టరేట్ లో పనిచేస్తున్నారు. శనివారం బాధ్యతలు స్వీకరించిన ఆయనను నగర పంచాయతీ సిబ్బంది ఆహ్వానం పలికారు. ఇప్పటివరకు కమిషనర్ గా తిరుమల రావు ఇన్చార్జి బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం బాధ్యతలు స్వీకరించిన కృష్ణమోహన్ పూర్తిస్థాయి బాధ్యతలతో విధుల్లో చేరారు. ఆకివీడు నగర పంచాయితీగా ఏర్పడిన 7వ కమిషనర్ గా కృష్ణమోహన్ బాధ్యతలు చేపట్టారు.

జగనన్న మా భవిష్యత్ 80శాతం పూర్తి

విశాలాంధ్ర-టి నరసాపురం : జగనన్న మాభవిష్యత్ కార్యక్రమం మండలం లో 80శాతం కుటుంబాలకు చెందిన సర్వే పూర్తయిందని మండల వైఎస్సార్ సిపి కన్వీనర్ ఎస్ వివికెహెచ్ శ్రీనురాజు తెలిపారు. ఈనెల 7నుండి 29వరకు నిర్వహించిన జగనన్న మా భవిష్యత్ కార్యక్రమం లో భాగంగా టి. నరసాపురం లోని వైసిపి మండల నాయకులు సొసైటీ చైర్ పర్సన్ దేవరపల్లి ముత్యాల్ ఇంటివద్ద శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనురాజు మాట్లాడుతూ మండలంలో జగనన్న మా భవిష్యత్ కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిందని అన్నారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బండి సుబ్బారావు, బొడ్డపాటి రాంబాబు, కన్నం సర్వేశ్వరావు, కలకం మల్లికార్జున రావు, ఉమ్మడి తేజ, సర్పంచ్ జి. సునంద తదితరులు పాల్గొన్నారు.

యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు మ్యాచ్ లు

విశాలాంధ్ర-ముదినేపల్లి: గ్రామీణ ప్రాంతాలలో యువతను ప్రోత్సహించేందుకే క్రికెట్ పోటీలు ఏర్పాటు చేయటం జరిగిందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు.డీఎన్ఆర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ముదినేపల్లిలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో ఇరుజట్లు తలపడ్డాయి. ఈ కార్యక్రమంలో ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ ఈడే వెంకటేశ్వరమ్మ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపిపి చొప్పర సునీత , రాచూరి రాధాకృష్ణ, నాయకులు నిమ్మగడ్డ బిక్షాలు, గూడపాటి వరప్రసాద్, తాడంకి రాకేష్, రాచూరి కుమార్, దివి సతీష్, ఎం. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగన్ పాలన

విశాలాంధ్ర-టి నరసాపురం: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో జగన్ పరిపాలన సాగుతోందని కేతవరం సర్పంచ్ తడికలపూడి శివ మాధవి కిషోర్ కుమార్ తెలిపారు. కేతవరం గ్రామ పంచాయతీలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా శనివారం గడప గడపకు వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరిస్తూ కుటుంబ సభ్యుల అనుమతితో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి స్టిక్కర్ లను ఇంటి గోడలకు, తలుపులకు అంటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం జగన్మోహనరెడ్డి అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బొడ్డపాటి రాంబాబు, బర్రె రవి బాబు, కొమ్ము సుబ్బమ్మ, నరసా రాజ్ కుమార్, కొమ్ము శ్రీను, బర్రె లక్ష్మీనారాయణ, సచివాలయ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో భార్యా భర్తలకు గాయాలు

ఒకరి పరిస్థితి విషమం

విశాలాంధ్ర-పాలకొల్లు: పాలకొల్లు నియోజకవర్గ పరిధిలోని దిగమర్రు బైపాస్ రోడ్డు వద్ద శనివారం ఉదయం గం.9 ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. బైక్ పై వెనుక కూర్చున్న భార్యకు అనుకోకుండా ఫిట్స్ రావడంతో కంగారుపడ్డ భర్త, ఎదురుగా ఉన్న రెయిలింగ్ ను, బైక్ తో బలంగా ఢీకొట్టాడు. దీంతో అనుకోని విధంగా ఈ ప్రమాదం సంభవించింది. బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు భార్యా భర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. భర్త పరిస్థితి విషమంగా ఉంది. వీరిని యలమంచిలి మండలం చించినాడ పెదపేటకు చెందిన వారిగా గుర్తించారు. దిగమర్రు సర్పంచ్ రాపాక నగేష్ కరుణాకర్ ప్రాణాపాయ పరిస్థితిని గమనించి, అటుగా వెళుతున్న పోలీస్ పెట్రోలింగ్ వ్యాన్ లో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సకాలంలో క్షతగాత్రులకు సహాయం అందించి ఆసుపత్రికి తరలించిన దిగమర్రు సర్పంచ్ రాపాక నగేష్ కరుణాకర్ను పలువురు అభినందిస్తున్నారు.

రక్త దానం చేయండి నిండు ప్రాణాన్ని కాపాడండి

విశాలాంధ్ర-అంబాజీపేట: మానవ సేవలోనే ఉంది మనిషికి తృప్తి, ఆ తృప్తి కోసం ఆపదలో ఉన్న సాటి మనిషిని ఆదుకోవడం మానవ ధర్మము అని, మానవ సేవలో ఉన్న తృప్తి మరొకటి ఉండదు అని శ్రీ స్వామి వివేకానంద యోగా ఆశ్రమం అండ్ ఆయుర్వేద ఫిజియోథెరపీ హాస్పిటల్ వైద్యుడు యోగా గురువు యోగా శ్రీనివాస్ అన్నారు. ఆయన స్టూడెంట్స్ ద్వారా నిత్యం రక్త దానం చేస్తూ ఎంతోమంది ప్రాణాలు కాపాడుతూ ఈరోజుకి 11 వేలకు పైగా రక్తదానాలు వారి స్టూడెంట్స్ నుంచి చేయించి ఎందరో ప్రాణాలు కాపాడారు. ఈ గురువారం శుక్ర, శని రెండు రోజులలో 16 మందికి బ్లడ్ ఇప్పించి ప్రాణం పోసి ప్రాణదాతలు అయ్యారని శ్రీనివాస్ అన్నారు. అమలాపురం ఏరియా హాస్పిటల్ లో, అమలాపురంలో పలు ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న 16 మంది రోగులకు వారు స్టూడెంట్స్ నుంచి బ్లడ్ ఇప్పించి ప్రాణం పోశారు.

జన సురక్ష బీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - కాట్రేనికోన: కేంద్ర ప్రభుత్వ జనసురక్ష బీమాపథకాలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కె. లక్ష్మీనారాయణ కోరారు. కాట్రేనికోన మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో జన సురక్ష పథకాలపై మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. లీడ్ బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త పథకాలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జనసురక్ష పథకాలైన జీవన జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన పథకాలు ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. సురక్ష బీమా యోజనలో సంవత్సరానికి రూ.20 లు ప్రీమియం చెల్లించాలన్నారు .18 సంవత్సరాలు నుండి 70 సంవత్సరాలు వరకు వయస్సు ఉన్నవారు అర్హులు కాగా, ప్రధానమంత్రి జీవన జ్యోతికి సంవత్సరానికి రూ.436 లు చెల్లించాలని ,వయస్సు 18 నుండి 50 సంవత్సరాలు లోపు వారు అర్హులన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ జన సురక్ష బీమా యోజనలో నమోదు కావాలని కాట్రేనికోన గ్రామ పంచాయతీ సర్పంచ్ గంటి వెంకటసుధాకర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఏ.పి.ఎమ్. ఎం. వెంకటేశ్వరావు, జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ గిడ్ల శ్రీనివాసరావు, నల్లా రాంబాబు, యూనియన్ బ్యాంక్ అధికారులు జి.ఎల్.ఎస్. వర్మ, పి. హరీష్ కుమార్ నాయక్, ఎం. రాంబాబు, వి. ఓ.ఏలు, మహిళలు పాల్గొన్నారు .

నాడు-నేడు పథకంలో 2వ దశ పాఠశాలలో 36 ప్రాజెక్టులపై సమీక్షా సమావేశం

విశాలాంధ్ర-ఆత్రేయపురం: మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ లతో ఎంపిడిఒ నాతి బుజ్జి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, యం.ఆనంద్ రాజు సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సమావేశములో ఎంపిడిఒ నాతి బుజ్జి మాట్లాడుతూ నాడు-నేడు పథకములో 2వ దశ పాఠశాలలో 36 ప్రాజెక్ట్ లపై ఏపి కాంపోనెంట్ పనులు ఎంత వరకు పూర్తి చేసారో అనే దానిపై సమీక్షించారు. ముఖ్యంగా పాఠశాలల తరగతి గదులలో మేజర్, మరియు మైనర్ రిపేర్లు ఉన్న వాటికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి తక్షణమే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. తదుపరి ప్రాధాన్యత అంశముగా రన్నింగ్ వాటర్ తో టాయిలెట్ పనులు లు పూర్తి చేయాలని తెలియజేసారు. ఈ సమావేశములో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీమతి నాతి బుజ్జి, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, శ్రీ యం.ఆనంద్ రాజు , మండల విద్యాశాఖాధికారి, శ్రీ పి.ప్రసాదరావు, ఏ.ఇ (హౌసింగ్) శ్రీ వి.వెంకట రెడ్డి , పరిపాలనాధికారి శ్రీ బి.వి.సురేంద్ర రెడ్డి మరియు మండలములోని అందరు ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

షామియానా డెకరేషన్ ఓనర్స్ - వర్కర్స్ అసోసియేషన్ వేడుకలు

విశాలాంధ్ర -కైకలూరు : కైకలూరు షామియానా డెకరేషన్ ఓనర్స్ & వర్కర్స్ అసోసియేషన్ 3 వ వార్షికోత్సవసభకు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ముఖ్యఅతిథిగా శాసన మండలి అధ్యక్షులు జయమంగళ వెంకటరమణ లు ముఖ్యఅతిథిగా కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి ఎన్ ఆర్ మాట్లాడుతూ మంచి ఒర్పుతో ప్రతిభతో పనిచేస్తున్న అసోసియేషన్ లోని అందరికీ అభినందనలు మరియు 3వ వార్షికోత్సవ శుభాకాంక్షలు అన్నారు. అసోసియేషన్ కోరిన విధంగా వారి సమావేశములు జరుపుకోవడానికి ఒక భవనానికి స్థలం కేటాయించాలని కోరగా పరిశీలనలో ఉందని త్వరలో కేటాయించడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం లాగా మాట ఇచ్చి తప్పటం లాంటివి లేవని, మాట ఇస్తామంటే అది మన జగనన్న ప్రభుత్వంలో చేస్తామంటే మేము కిందనుండి పైకి వచ్చిన వాళ్ళమే ప్రతి పేదవాడి కష్టము తెలిసిన వాళ్ళమే అని అన్నారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పని చేస్తున్న టైం లో తగిన జాగ్రత్తలు తీసుకొని పనిచెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ బొప్పన శివ కుమార్, వైస్ ప్రెసిడెంట్ కాపవరపు దుర్గాప్రసాద్, జనరల్ సెక్రెటరీ కురెళ్ళ మురళీకృష్ణ,మురిపి బాలాజీ, బొడ్డు ఏసుబాబు, ఉదిసి వెంకన్న, జామి రాంబాబు, పెద్దిరెడ్డి ప్రసాద్, ఎ. వి రాంబాబు, డి. లక్ష్మీనారాయణ, వి సల్మాన్ రాజు, కైకలూరు నియోజకవర్గ సౌండ్, లైటింగ్, డెకరేషన్ ఓనర్స్ - వర్కర్స్ వారు పాల్గొన్నారు.